
తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, మే 24, 2025 | సంపుటి-1 సంచిక-163 పేజీలు-10
The Largest Readers Local Digital Daily


## విత్తన మోసాలపై ఉక్కుపాదం

- సబ్సిడీ విత్తనాలు పీఏసీఎస్, ఆగ్రో కేంద్రాల్లోనే కొనాలి
- రైతు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్
- కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశం
- అధీకృత డీలర్ల వద్దే కొనాలని కలెక్టర్ స్పష్టం!

7





# జహీరాబాద్‌ను నెంబర్ వన్ చేస్తా!

- సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజంగా మారుస్తా
- కాంగ్రెస్ హయాంలోనే ఇక్కడ పరిశ్రమలు
- నిమ్జ్ అభివృద్ధిని పట్టించుకోని గత ప్రభుత్వం
- భూమి కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు
- షుగర్ ఫాక్టరీ కోసం భూమి కేటాయిస్తాం
- నారాయణఖేడ్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం
- అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తాం
- జహీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

## రూ.494.67 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

రాష్ట్రంలో జహీరాబాద్ ప్రాంతాన్ని పారిశ్రామికంగా నెంబర్ వన్ చేస్తానని, గేటు వే అఫ్ ఇండస్ట్రీగా నిలిచేలా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ బహిరంగసభలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. జహీరాబాద్ నియోజకవర్గానికి సీఎం రావడంతో సీఎం రేవంత్ మాట్లాడుతున్నంతసేపు ప్రజలు, కార్యకర్తలు, ఈలలు వేసి చెప్పట్లతో సందడి చేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు ప్రజలను భారీగా సమకరించడంలో సీఎం సభ విజయవంతంగా ముగిసింది.

సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)



2,3,4,5లో



## పరిశ్రమలు తీసుకొచ్చింది ఇందిరాగాంధీ

- ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్‌కు విడదీయరాని అనుబంధం
- ఇందిరా గాంధీని ఎంపీగా గెలిపించి ప్రధానిని చేసిన ఘనత మనదే..
- అభివృద్ధికి పునాదులు వేసింది ఆమే..
- సంక్షేమంలో తెలంగాణ టాప్
- మంత్రి దామోదర రాజనర్సింహ



## ఇందిరమ్మ తరహాలో రేవంత్ పాలన

- కాంగ్రెస్ హయాంలో వేగంగా ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి..
- నీలం మధు ముదిరాజ్
- మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి జహీరాబాద్ పర్యటనకు హాజరు

## ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాలి

- జిల్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎద్యుకేషన్ ట్రైనింగ్ ఏర్పాటు చేయాలి
- ఎమ్మెల్సీ అంజిరెడ్డి
- సీఎంకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్సీ





# దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే..

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 26 కోట్లతో నిర్మించిన కేంద్రీయ విద్యాలయం ప్రారంభం

**ఝరాసంగం మే 23 (సిరి న్యూస్) :** విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయించడంతోపాటు రాష్ట్ర, దేశ భవిష్యత్తులను కూడా నిర్ణయిస్తాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని మచ్నూర్ గ్రామ సమీపంలో గల రూ. 26 కోట్లతో నిర్మించిన కేంద్రీయ విద్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభిచారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు,ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.అనంతరం పాఠశాల విద్యార్థులతో కరాచలనం చేశారు. ముందుగా పాఠశాల ఆవరణ ముందు నుండి అర్చకులు వేదమంత్రోచరనాలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రూ.100 కోట్లతో 9.5 కిలోమీటర్ల ఫోర్ లైన్ నిమ్జ్ రోడ్డును ఫస్తాపూర్ సభస్థలి వద్ద ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి, రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,మాజీ మంత్రి చంద్రశేఖర్, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, సంజీవరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోదావరి అంజిరెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, మే 23 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా హుగ్గెల్లిలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుని విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించారు. బేగంపేట ఎయిర్పోర్ట్ నుండి హెలికాప్టర్ లో జహీరాబాద్ కు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐజీ సత్యనారాయణ, ఎంపీ సురేష్ షెట్కర్, ఎంపీ కాంటెస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు తదితరులు స్వాగతం పలికారు. హుగ్గెల్లిలో బసవేశ్వరుడి విగ్రహం వద్ద వేద పండితులు, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ పరితోష్ పంకజ్ లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బసవేశ్వరుడి విగ్రహ ప్రారంభోత్సవం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ విశ్వగురు బసవేశ్వరుని స్ఫూర్తి, ఆలోచన విధానంతో బసవేశ్వరుని దీవెనలతో కాంగ్రెస్ ప్రభుత్వం జన గణనలో కుల గణన చేసి చూపెట్టిందని తెలియజేశారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ అడుగడుగున మహాత్మా జ్యోతి రావు పూలే, మహాత్మా గాంధీ, బసవేశ్వరుడు స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని ప్రజలందరికీ అందజేయాలని ఆయన ఆక్షించారని ఆయన సూచనలతోనే తెలంగాణలో కుల గణన చేసి చూపించామన్నారు. కార్యక్రమంలో మంత్రి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ , జిల్లా ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ, ఎంపీ సురేష్ షట్కర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, జిల్లా లింగాయత్ సమాజా నాయకులు పాల్గొన్నారు.








## పరిశ్రమలు తీసుకొచ్చింది ఇందిరాగాంధీ

- ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్‌కు విడదీయరాని అనుబంధం
- ఇందిరా గాంధీని ఎంపీగా గెలిపించి ప్రధానిని చేసిన ఘనత మనదే..
- అభివృద్ధికి పునాదులు వేసింది ఆమే..
- సంక్షేమంలో తెలంగాణ టాప్
- మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి ప్రతినిధి, మే 20 (సిరి న్యూస్) : తొలిసారి సీఎం రేవంత్ రెడ్డి 16 నెలల కాలం తరువాత మన ప్రాంతానికి వచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన బసవేశ్వరుని విగ్రహాన్ని ఈరోజు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం సంతోషకరం.. బసవేశ్వరుని బాటలోనే సామాజిక న్యాయం కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎస్సీ వర్గీకరణ, కులగణన, బీసీల రిజర్వేషన్లు అన్నీ సామాజిక న్యాయ సాధనలో ముందడుగు వేస్తుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్‌కు విడదీయరాని అనుబంధం ఉందని తెలియజేసారు. 1980లో ఉక్కు మహిళ ఇందిరాగాంధీ గారిని ఎంపీగా గెలిపించి, ప్రధానిని చేసిన ఘనత మనదన్నారు. సంగారెడ్డి, మెదక్, జహీరాబాద్‌లో నేటి అభివృద్ధికి నాడే ఆమె పునాదులు వేశారు. ఆర్డినన్స్ ఫాక్టరీ ఏర్పాటు చేశారు. పటాన్‌చెరు ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి, ఎన్నో పరిశ్రమలను నెలకొల్పారన్నారు. సింగూరు ప్రాజెక్టైనా, ఇండస్ట్రియల్ ఇన్‌వెస్ట్‌మెంట్ జోన్ అయినా తెచ్చింది కాంగ్రెస్సే అని అన్నారు. తెలంగాణ అంటే భూపోరాటాలు, ఉద్యమాలు, ఆ భూపోరాటాలను గుర్తించి లక్షల ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు పంచింది కాంగ్రెస్ పార్టీ, ఇందిరమ్మ, ఏ ఊరికి పోయినా కాంగ్రెస్ ఇచ్చిన భూములు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు కనిపిస్తాయన్నారు. గతంలో ప్రజలకు భూహక్కులు కల్పించింది ఇందిరమ్మ అని, ఈరోజు మళ్లీ భూభారతి ద్వారా రైతులకు తమ భూములపై సంపూర్ణ హక్కులు రేవంత్ సర్కార్ కల్పిస్తుదన్నారు. రైతులకు ధరణి పీడ ను దూరం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, 500లకు గ్యాస్ సిలిండర్ ద్వారా అన్ని వర్గాల పేదలను ఆదుకుంటున్నామన్నారు. వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూనే, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.










## భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు

నిమ్జ్ భూ నిర్వాసితులైన 5612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ కుటుంబాలకు భోజనాలు పెట్టి ఇండ్ల పట్టాలు ఇచ్చే బాధ్యత జగ్గారెడ్డికి అప్పగించారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు, ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణ ఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. బి హెచ్ ఈ ఎల్, బి డి ఎల్, నిమ్జ్ ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. 15 నెలల్లో తెలంగాణ కు 3 లక్షల కోట్ల పెట్టుబడుల్ని తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

## షుగర్ ఫాక్టరీ కోసం భూమి కేటాయిస్తాం..

చెరుకు పంటకు జహీరాబాద్ ప్రతీతని, ఇక్కడ ఏటా 10 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు ఉత్పత్తి జరిగేదని, ఫ్యాక్టరీ లేనందున ఇబ్బందులు పడుతున్నట్లు స్థానిక నేతలు తన దృష్టికి తెచ్చినట్లు సీఎం తెలిపారు. జహీరాబాద్ చెరుకు రైతులు సహకార సంఘంగా ఏర్పడి ముందుకు వస్తే నిమ్జ్ లో స్థలం కేటాయిస్తానని, చెరుకు కర్మాగారం ఏర్పాటుకు సహకారం అందిస్తామని చెప్పారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. ప్రతిపక్షాలు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు.





# జహీరాబాద్‌ను నెంబర్ వన్ చేస్తా!







- సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజంగా మారుస్తా
- కాంగ్రెస్ హయాంలోనే ఇక్కడ పరిశ్రమలు
- నిమ్జ్ అభివృద్ధిని పట్టించుకోని గత ప్రభుత్వం
- భూమి కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు
- షుగర్ ఫాక్టరీ కోసం భూమి కేటాయిస్తాం
- నారాయణఖేడ్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం
- అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తాం
- జహీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- రూ.494.67 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

## రూ. 494.67 కోట్ల పనులకు శంకుస్థాపనలు

**జహీరాబాద్ నియోజకవర్గంలో రూ.100 కోట్లతో నిర్మించిన 9 కిలో మీటర్ల గ్రీన్ కారిడార్ నిమ్జ్ రోడ్డు, రూ.100 కోట్లతో జహీరాబాద్ పట్టణంలో నిర్మించిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. చిరాగ్‌పల్లిఇప్పపల్లి గ్రామాల మధ్య రూ.20 కోట్లతో రోడ్డు పనులకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, మహిళా సంఘాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెక్కులు పంపిణీ చేసారు. పస్తాపూర్ సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. రూ.2 కోట్ల తో 3 షిఫ్ట్ ల వారిగా మహిళా సహకార సంఘాలచే నిర్వహించబోయే ఇండియన్ ఆయిల్ ఔట్ లెట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.**

## సీఎం సభ సక్సెస్

జహీరాబాద్ నియోజకవర్గానికి సీఎం రావడంతో సీఎం రేవంత్ మాట్లాడుతున్నంతసేపు ప్రజలు, కార్యకర్తలు, ఈలలు వేసి చెప్పట్లతో సందడి చేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు ప్రజలను భారీగా సమకరించడంలో సీఎం సభ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సీనియర్ అడ్వైజర్ షబ్బీర్, లోకల్ శాసనసభ సభ్యుడు మాణిక్ రావు, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రెడ్డి, జూకల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి జహీరాబాద్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ మంత్రి చంద్రశేఖర్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు టీజీఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం.నరేందర్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, యువ నాయకులు తన్వీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు పటేల్, డి సి ఏ వైస్ చైర్మన్ శివకుమార్ కి, లైబ్రరీ చైర్మన్ అంజన్న నియోజకవర్గ, జహీరాబాద్ నియోజకవర్గంలోని మండలాల, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు మహిళలు, కాంగ్రెస్ నాయకులు, ఆందోల్, నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రజలు పరిసర గ్రామ ప్రాంతాల మహిళలు, నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**సంగారెడ్డి ప్రతినిధి, మే 20 (సిరి న్యూస్) :** రాష్ట్రంలో జహీరాబాద్ ప్రాంతాన్ని పారిశ్రామికంగా నెంబర్ వన్ చేస్తానని, గేటు వే అఫ్ ఇండస్ట్రీగా నిలిచేలా అభివృద్ధి చే స్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ బహిరంగసభలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి మెదక్ ప్రాంతానికి ఇందిరమ్మకు ఉన్న అనుబంధం విడదీయలేనిదని ఆయన అన్నారు. మెదక్ పేరు గుర్తొస్తేనే ఇందిరమ్మను తలచుకుంటామని తెలిపారు. మెదక్ పేరు గుర్తొస్తేనే ఇందిరమ్మను తలచుకుంటామని తెలిపారు. అలాగే ఇందిరమ్మ గుర్తొచ్చిన ప్రతీసారి మెదక్‌ని తలుచుకుంటామని ఆయన వివరించారు. ఇందిరమ్మ తన చివరి రోజుల్లో మెదక్ ఎంపీగా కొనసాగారని గుర్తుచేశారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి పాలకులు అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు కేటాయిం చామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్పూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటున్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు కోసం ప్రధాని మోడీని ఎన్ని సార్లు అయిన కలుస్తామని స్పష్టం చేశారు. చెరువు మీద అలిగితే మనకే వాసన వస్తుందని అన్నారు. నేను మీ కోసం పని చేస్తా కష్టపడుతానన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిమ్జ్ అభివృద్ధి కుంటుపడిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచాం, భూ సేకరణను వేగవంతం చేశామని చెప్పుకొచ్చారు. త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ ఇక్కడ పనులు ప్రారంభిస్తోందని చెప్పారు.





# ఇందిరమ్మ తరహాలో రేవంత్ పాలన

- కాంగ్రెస్ హయాంలో వేగంగా ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి..
- నీలం మధు ముదిరాజ్
- మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి జహీరాబాద్ పర్యటనకు హాజరు



**సంగారెడ్డి ప్రతినిధి, మే 23 (సిరి న్యూస్)** : మెదక్ పార్లమెంట్ సభ్యురాలిగా పనిచేసిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రగతిని మరింత ముందుకు తీసుకొని వెళుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి బస్వేశ్వర విగ్రహం, కేంద్రీయ విద్యాలయం, బహిరంగ సభకు నీలం మధు ముదిరాజ్ హాజరైనారు. జహీరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన బసవేశ్వర విగ్రహంతో పాటు కేంద్రీయ విద్యాలయ ప్రారంభోత్సవం, మహిళా స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న ఆయన, అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలన గుర్తు చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆనాడు ఇందిరమ్మ దయతో ఉమ్మడి మెదక్ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతానికి మరిన్ని నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరా బాద్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని ఆ య కార్యక్రమాలలో మంత్రులు దామోదర రాజనరసింహ, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యేలు సంజీవ రెడ్డి, లక్ష్మికాంత్ రావు, మదన్ మోహన్ రావు, మాణిక్ రావు, టీజిఐఐసి చైర్మన్ నిర్మలా రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఇంచార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు.



# ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలి

- జిల్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ ఏర్పాటు చేయాలి
- ఎమ్మెల్సీ అంజిరెడ్డి
- సీఎంకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్సీ



**జహీరాబాద్, మే 23 (సిరి న్యూస్) :** జహీరాబాద్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ అంజిరెడ్డి కలిశారు. జహీరాబాద్ ప్రాంతంలో ముఖ్యంగా పారిశ్రామికరంగం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇక్కడ ప్రాంత విద్యార్థులకు అనుగుణంగా వారి నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఐటిఐ, కళాశాల ఏర్పాటు చేయాలని, అలాగే డైట్ ( జిల్లా ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్) ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే జహీరాబాద్ ప్రాంతంలో చెరుకు రైతులు ఎక్కువ మొత్తం లో ఉన్నందున వారిని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఇక్కడ ప్రాంతంలో మూతపడిన ( చెరుకు కర్మాగారం) మళ్ళీ పునరుద్ధరించాలన్నారు. నారింజ ప్రాజెట్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యే లు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులు

**గుమ్మడిదల, మే 23 (సిరి న్యూస్) :** నల్లవల్లి డంపింగ్ యార్డ్ విషయమై ముఖ్యమంత్రి పర్యటనలో నిరసన వ్యక్తం చేస్తారన్న విషయం తెలియడంతో డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తున్న నేతలను గృహనిర్బంధంతో పాటు కొందరిని అరెస్టు చేసి గుమ్మడిదల పోలీస్ స్టేషన్ కు తరలించారు. గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి ప్యారా నగర్ గ్రామాల వద్ద నిర్మాణం చేపడుతున్న డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని గత వంద రోజుల పైబడి నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసినదే. శుక్రవారం ముఖ్యమంత్రి జహీరాబాద్ పర్యటనకు వస్తున్న సందర్భంగా తమ నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేస్తామన్న విషయం తెలియడంతో నల్లవల్లి గ్రామస్తులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డిని గృహనిర్బంధం చేశారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం పాటుపడడమే మా ధ్యేయం మని అరెస్ట్ అయిన నల్లవల్లి గ్రామానికి చెందిన యువకులు పులిమామిడి రవీందర్, కొరివి సురేష్, మన్నె విజయ రామకృష్ణ, కుమ్మరి ఆంజనేయులు, సాదపల్లి రాజు గౌడ్, మిరియాల చంద్రశేఖర్, శ్రీశైలం తెలిపారు.

### శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం నేరమా?

గుమ్మడిదల మండలం నల్లవల్లి డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శాంతియుతంగా ఉద్యమిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని గృహనిర్బంధంలో ఉంచడం అత్యంత దుర్మార్గమైన



చర్యగా గుమ్మడిదల గ్రామ రైతు జెఏసీ అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజా ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరమైన డంపింగ్ యార్డ్‌ను ప్రతిఘటిస్తూ ప్రజల పక్షాన గళం వినిపిస్తున్న గోవర్ధన్ రెడ్డిని అణచివేయాలనే కుట్రతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. నల్లవల్లి ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును పూర్తిగా విరమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల మద్దతుతో ఈ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మండల జేఏసీ నాయకులు చిమ్ముల దేవేందర్ రెడ్డి, సూర్య నారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, అంజనేయులు యాదవ్, మల్లేష్ యాదవ్, నడిమింటి ఆంజనేయులు, వెంకటేష్ యాదవ్, పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి






**పటాన్ చెరు, మే 23 (సిరి న్యూస్) :** మారుతి నగర్ లోని సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని డివిజన్ కార్పొరేటర్ సిందు ఆదర్శ్ రెడ్డి అన్నారు. శుక్రవారం శేరి లింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ సురేష్ ,ఇంజనీరింగ్ ఈఈ శంకర్,సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు,డివిజన్ కార్పొరేటర్లు భారతి నగర్ డివిజన్ లో పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ గ్రీన్ వేస్ట్ వ్యర్థాలు లిఫ్టింగ్ చేయడం లేదని, డివిజన్ లో బాబ్కాట్ కొరత ఉంది అని తెలిపారు. మాక్స్ సోసైటీ కాలనీకి వెళ్లే దారిలో భేల్ స్థలం లో రోడ్డుకిరువైపులా చెత్తచెదారం పేరుకుపోయి దుర్గంధభరితమైన వాసన వేద జల్లడం వల్ల శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ద్వారా గతంలో శుభ్రం చేయించిన పలితం లేకుండా పోయిందని తెలిపారు. బెల్ యాజమాన్యం తో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని, చైన్ లింక్ మెష్ ఏర్పాటు కు నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కార్పొరేటర్ కోరడం జరిగింది. ఎల్.ఐ.జీ కాలనీ, అన్నమయ్య ఎనక్లేవ్ లో సుమారు 80లక్షల సి.సి రోడ్ పనులకు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరగా దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో సాంక్షన్ చేస్తానని హామీ ఇచ్చారు.సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను మంజూరు చేయడానికి కృషి చేస్తానని జోనల్ కమిషనర్ హేమంత్ గారు పేర్కొన్నారు.

# సాగుకు సాంకేతిక దన్ను!



- రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరం
- వ్యవసాయ రంగంలో ఆధునికతను వినియోగించుకోవాలి
- వ్యవసాయానికి దూరమవుతున్న రైతులు
- కొత్త వంగడాలు కొందరికి పరిమితం
- సీజన్ లో ఎరువులు విత్తనాలు, సకాలంలో అందించాలి: రైతులు

**గుమ్మడిదల, మే 23 (సిరి న్యూస్)** ప్రస్తుతం కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం ముందుకు వస్తున్న మారు మూల గ్రామాల రైతులకు చేరలేకపోతున్నాయి. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఉప యోగపడుతుందో లేదో అన్న సందేహాలు వ్యక్తమవు తున్నాయి. వ్యవసాయ రంగాన్ని ఆధునికరించేందుకు ప్రభుత్వం వ్యవసాయ విశ్వవిద్యాలయాలను నెలకొల్పి కొత్త కొత్త పద్ధతులను ప్రవేశపెట్టిన ఎన్ని సబ్సిడీలు అందజేసిన నేటికీ మారుమూల గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులందరికీ చేయలేకపోవడం అనడంలో సందేహం లేదు. ఆధునిక వ్యవసాయం పైన గ్రామీణ రైతులకు సరైన అవగాహన లేని కారణంగా నేటికీ రైతులు పాత పద్ధతిలోనే అవలంబిస్తూ వ్యవసాయాన్ని సాగిస్తున్నారు. ఫలితంగా అధిక దిగుబడులు రాక రైతులు దిగులు చెందుతున్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అవగాహన కల్పిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన పరచుకోలేకపోతున్నారు. ఆలోచనతో ఉన్న కొద్ది మంది రైతులకు మాత్రమే కొత్త వంగడాలు కొత్త పరి కరాలు అందుతున్నాయి. వ్యవసాయ అధికారులు మారుమూర గ్రామాలలో పర్యటించి రైతులకు వ్యవసా యంపై తగిన సూచనలు సలహాలు పూర్తిస్థా యిలో అందించలేకపోతున్నారని విమర్శలు వినిపిస్తు న్నాయి.

## వ్యవసాయం పైన అవగాహన లేని రైతులు ఎంతోమంది...

ఆధునిక వ్యవసాయం పైన అవగాహన లేని రైతులు ఎంతోమంది ఉన్నారని చెప్పవచ్చు. కొత్త కొత్త వంగడాలు వస్తున్నప్పటికీ వారు పాత వంగడాల పద్ధతిని పాటిస్తూ వ్యవసాయాన్ని సాగు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఈ ఖరీఫ్ సీజన్ కు ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో అవగాహన సదస్సులను కల్పించి ప్రస్తుత ఆధునిక యుగానికి అనుగుణంగా పంట సాగును సాగు చేస్తే అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని చెప్పవచ్చు. పాత వంగడాలను సాగు చేయడం వలన కొంతమంది రైతులు ఆశించిన స్థాయిలో లాభాలను పొందలేకపోతున్నారు.

## మారుమూల గ్రామాలపై దృష్టి సారించండి..

రైతులు సాగు చేసే వ్యవసాయానికి వాతావరణం అనుకూలించకపోవడం వల్ల పంట దిగుబడి తగ్గుతుంది. ప్రస్తుతం ఉన్న వాతావరణానికి అనుకూ లంగా రూపొందించిన వంగడాలను సరైన సమయంలో రైతులకు అందించడంలో విఫలమవుతు న్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పెద్ద గ్రామాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలకు చెందిన రైతులకు గ్రామీణ స్థాయిలో తగు సూచనలు సలహాలు ఇవ్వడం వలన వారిలో కూడా చైతన్యం వచ్చి అధిక దిగులు సాధించడానికి అవకాశం ఉంటుంది రైతులను చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా



## సీజన్ కు అనుకూలంగా ఎరువులు విత్తనాలు అందించాలి

ఖరీఫ్ సీజన్ లో రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలను అందించాలని రైతులు కోరుతున్నారు. వర్షాలు పడిన అనంతరం ఎరువులు విత్తనాలు అందుబాటులో లేకపోవడం వల్ల వర్షం పడిన ఫలితం లేకుండా పోతుంది. సకాలంలో ఎరువులు విత్తనాలు అందించి రైతులకు అధిక దిగుబడిలు వచ్చే విధంగా సూచనలు సలహాలు అందించి రైతులను చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని వారికి కావలసిన ఎరువులు విత్తనాలు సకాలంలో అందించాలని రైతులు కోరుతున్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమాన్ని మండలంలో నిర్వహిం చినప్పటికీ ఆశించిన స్థాయిలో రైతులు మాత్రం ఈ కార్యక్రమాలకు హాజరు కాలేకపోతున్నారు. రైతు అవగాహన సదస్సుల పేరుతో సమా వేశాలను గ్రామాలలో ఏర్పాటు చేస్తు న్నప్పటికీ సామాన్య రైతులు మాత్రం ఎక్కడ కనిపించడం లేదు. ప్రతి గ్రామంలో సమావేశాలను ఏర్పాటు చేశారు కానీ ఎక్కడ కూడా భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్న దాఖలాలు మాత్రం లేవు. కేవలం పెద్ద రైతులు మాత్రమే సమావేశాలకు హాజరవుతున్నారు. పూర్తిస్థాయిలో రైతులకు సమాచారం లేకపోవడమే కారణమని తెలుస్తుంది. ప్రతి గ్రామంలో శాస్త్రవేత్తలు సదస్సులకు హాజరవుతున్నప్పటికీ వ్యవసాయం చేస్తున్న రైతులు ఎవరు కూడా ఆశించిన స్థాయిలో హాజరు కావడం లేదు అంటే అధికారుల సమాచారం లోపమా, రైతుల నిర్లక్ష్యమా అన్నది అర్థం కాని పరిస్థితి.

# నోళ్లు తెరిచిన మ్యాన్ హోళ్లు

- అందులో పడితే అంతే సంగతులు

గుమ్మడిదల మే 23 (సిరి న్యూస్) హాలో నేనండి మ్యానువల్ ను నోరు తెరుచుకొని ఉన్న నన్ను పట్టిం చుకునే వారే లేరండి. మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మ డిదలలో మ్యానువల్ నోరు తెరుచుకోవడంతో అందులో పడితే అంతే సంగతులు అన్న విషయాన్ని మున్సిపాలిటీ అధికారులు మర్చిపోతున్నారు. నిత్యం ఆ ప్రాంతం నుండి ఎంతోమంది కాలినడకతో పాటు ద్విచక్ర వాహనం పైన పోతుంటారు కానీ రాత్రి సమయంలో అందులో పడే ప్రమాదం ఎక్కువగా ఉంది. అందులో పడితే అంతే సంగతులు అన్న విషయాన్ని మర్చిపోతున్నారు. ఇది పద్మాలయ ఫోటో స్టూడియో ఓబుల్ రెడ్డి ఇంటి పక్కన ఉన్నది. మున్సి పాలిటీ అధికారులు వెంటనే స్పందించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై మాన్యువల్ ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు



# జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

***సంగారెడ్డి ప్రతినిధి, మే 23 (సిరి న్యూస్):*** తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభకు జర్నలి స్టులందరు తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగా రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారన్నారు. శుక్రవారం సంగారెడ్డిలోని ఐబీ గెస్ట్ హౌస్ లో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ను జర్నలిస్టులు ఆవిష్కరించారు. ఈ నెల 31న హైదరాబాద్ లోని జలవిహార్ లో జర్నలిస్టు జాతర రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు



విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సభకు ఉమ్మడి మెదక్ జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూజే నాయకులు శ్రీధర్, పరాశురాం, యోగానంద రెడ్డి, సునీల్, శ్రీనివాస్, రాము, నాని తది తరులు పాల్గొన్నారు.

# విత్తన మోసాలపై ఉక్కుపాదం

- సబ్సిడీ విత్తనాలు పీఏసీఎస్, ఆగ్రో కేంద్రాల్లోనే కొనాలి
- రైతు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్
- కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశం
- అధీకృత డీలర్ల వద్దే కొనాలని కలెక్టర్ స్పష్టం!



**పాపన్నపేట, మే 23 (సిరి న్యూస్) :** పాపన్నపేట మండలంలో కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. రైతు ఆగ్రోస్, రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు.. విత్తనాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్), ఆగ్రో రైతు సేవా కేంద్రాలలోనే కొనుగోలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విత్తనాల క్రయవిక్రయాల రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ... విత్తన కంపెనీల పత్రాలు, ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్సులు, కొనుగోళ్ల రిజిస్టర్లు, స్టాక్ వివరాలు, ధరల పట్టిక బోర్డు వంటివాటిని నిశితంగా తనిఖీ చేశారు. తక్కువ ధరకు ఆశపడి అనధికారిక డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దని హెచ్చరించారు. రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన తర్వాత రైతు సంతకంతో కూడిన రశీదును తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగా మాధురి, ఏఈఓలు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి పరిహారం

- బిల్డర్ నుంచి ఇప్పించిన ఆనంద్ కృష్ణారెడ్డి

**జిన్నారం, మే 23 (సిరి న్యూస్) :** బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న నక్క శ్రీను బాబు విద్యుత్ షాక్ తో మరణించాడు. చందా నగర్ లో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటిలో కరెంట్ పని చేస్తుండగా షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో విషయం గురించి మృతుని బంధువులు బొల్లారం మున్సిపల్ బీజేపీ ప్రెసిడెంట్ ఆనంద్ కృష్ణారెడ్డికి సమాచారం అందించారు. చందా నగర్ లో ఇంటి యజమానిని పిలిపించి మృతుడు శ్రీను బాబు భార్య కుమారికి రూ 13,00,000/-ఇప్పించడం జరిగింది. మృతునికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబం తరపున మాట్లాడి నష్టపరిహారం ఇప్పించిన ఆనంద్ కృష్ణారెడ్డి కి అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అఖండ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం



**జిన్నారం, మే 23 (సిరి న్యూస్) :** జంగంపేట రేణుకాఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో లోక కళ్యాణార్థం, అమ్మవారి అనుగ్రహనార్థం అఖండ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ మహా యజ్ఞాన్ని ఈ ఆదివారం ఉదయం 9:05 నిమిషాలకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయ అర్చకులు శ్రీనివాస భార్గవ, ఆలయ కమిటీ చైర్మన్ శేరికారి వెంకట్ రెడ్డి వివిధ గ్రామాలు, హైద్రాబాద్ లోని వివిధ ప్రాంతాల నుండి వస్తున్న 150 మంది మహిళా భక్తులు 11 సార్లు ఈ పారాయణాన్ని చెస్తారని తెలిపారు. ఈ మహత్తరమైన కార్యక్రమం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, అర్చన జరుగుతుంది. పారాయణ అనంతరం అన్నప్రాసాద వితరణ ఉంటుందని, కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

# తడిసిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య



**మెదక్ కలెక్టరేట్, మే 23 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకంలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని, వర్షానికి తడిసిన వడ్లను కొనుగోలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం మెదక్ ఏరియా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన అయన మాట్లాడుతూ.. అకాల వర్షానికి తడిసిన ధాన్యన్ని కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యన్ని తరలించేందుకు అవసరమైన లారీలు అందుబాటులో లేవన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నీవరించాలని డిమాండ్ చేశారు. రాజకీయ జోక్యంతో అర్హత కలిగిన వారికీ అన్యాయం చేస్తే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ఇపఖ,ఇన్చార్జిలు చెప్పిన వారికే ప్రభుత్వ పథకాలు ఇవ్వాలనే ఆలోచన సరైంది కాదన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది లబ్దిదారులు ఎదురుచూస్తున్న ప్రభుత్వంలో చలనం లేదన్నారు. నిధులు లేవంటూనే అందాల పోటీలకు కోట్లాది రూపాయలు ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. కల్యాణలక్ష్మి పథకంలో ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ అమలు చేయకుండా.. అందాల పోటీదారులకు ఒక్కొక్కరికి కిలో బంగారం కానుకగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం సిగ్గుచేటన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా మెదక్ ఏరియా కమిటీ కన్వీనర్ మల్లేశం, కమిటీ సభ్యులు సంతోష్, అజయ్, యశోద, లచ్చగౌడ్, నాగమణి, నాయకులు కవిత, యాదగిరి, షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

- అందించిన జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్

**నారాయణఖేల్, మే 23 (సిరి న్యూస్)** నారాయణఖేడ్ పట్టణంలోని సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.100000 లక్ష చెక్కను నారాయణఖేడ్ టౌన్ ఎస్ఐ విద్యా చరణ్ కి జి.ఎం.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ అందించారు. వారితోపాటు బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నర్సింలు, శ్రీకంత్, ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ సాగర్,బీమ్ ఆర్మీ అధ్యక్షులు తుకారాం తదితరులు ఉన్నారు

సిరికి స్పందన




# బడిబాట కరపత్రాలు ఆవిష్కరణ



**చేగుంట, మే 23 (సిరి న్యూస్) :** చేగుంట మండలంలోని వడియారం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో 'బడిబాట' కరపత్రాలను మండల విద్యాధికారి నీరజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యం.ఈ.ఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని మన ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ఉచిత పాఠ్యపు స్తకాలు, వర్క్ పుస్తకాలు, యూనిఫామ్స్ తో పాటు అంకిత భావం, ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్దిరాములు, ఉపాధ్యాయులు ప్రియదర్శిని, వసంత, సంతోషిమాత,అమరేశ్వరి మరియు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రాథమిక బోధనలో కొత్త ఒరవడి

## ఉపాధ్యాయుల నైపుణ్యాల పెంపునకు దోహదం

- భవిష్యత్ తరాలకు మెరుగైన పునాదులు
- ఉపాధ్యాయుల శిక్షణకు కలెక్టర్ ప్రాధాన్యం
- నాణ్యమైన ప్రాథమిక విద్యే లక్ష్యం
- ఉపాధ్యాయుల సామర్థ్యాలను పెంచుతున్న
- కలెక్టర్ రాహుల్ రాజ్



**పాపన్నపేట, మే 23 (సిరి న్యూస్) :** ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఒకటి నుండి ఐదో తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులకు శిక్షణ ఎంతగానో అవసరమని కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. ప్రాథమిక పాఠశాల విద్య నాణ్యతను పెంచడం, ఉపాధ్యాయుల సామర్థ్యాలను, బోధనా నైపుణ్యాలను మెరుగుపరచడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కోసం ఏర్పాటు చేసిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నైపుణ్యత కలిగిన జిల్లా రిసోర్స్ పర్సన్స్ ద్వారా ఉపాధ్యాయులకు అందిస్తున్న శిక్షణను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సామర్థ్యాలను మెరుగుపరచడానికి, కొత్త బోధనా పద్ధతులను పరిచయం చేయడానికి, వారి వృత్తిపరమైన నైపుణ్యాన్నినిరంతరం పెంచడానికి ఈ శిక్షణ ఒక గొప్ప కార్యక్రమమని తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి, వచ్చే విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు. ఉపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు

- మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆవేదన



**పాపన్నపేట, మే 23 (సిరి న్యూస్) :**
పాపన్నపేట మండలం నాగుసానిపల్లిలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పర్యటించారు.. గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... నాగుసానిపల్లి ఐకేపీ, సొసైటీ కొనుగోలు కేంద్రాలు ఉన్నప్పటికీ ధాన్యం కొనుగోలు, కేంద్రాల వద్ద లారీలు పంపకపోవడం, రైస్ మిల్ ల వద్ద ధాన్యాన్ని దించుకోకపోవడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని ఆమె ఆరోపించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గతంలో కేసీఆర్ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. రైతుబంధు, రైతుభరోసా పథకాలను కర్షకులకు అందించడం లేదని ఆమె పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించి ఉంటే రైతులు అకాల వర్షాల నుంచి తప్పించుకునే వారని ఆమె అభిప్రాయపడ్డారు.

### అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం :

అకాల వర్షాలకు తగిన సదుపాయాలు కల్పించకపోవడం వల్లధాన్యం పూర్తిగా తడిసిపోయిందని, టార్పాలిన్ కవర్లు కప్పినప్పటికీ మొలకలు వచ్చాయని ఆమె అన్నారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించడానికి జిల్లా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ కొనుగోలు కేంద్రాలకు రాలేదని ఆమె ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యంపై జిల్లాలో ఎవరూ పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు.

### కలెక్టర్‌తో పోన్‌లో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాలని, లేనిపక్షంలో ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుతో ఫోన్‌లో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీ తరపున రైతులకు మద్దతుగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని పద్మ దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాపన్నపేట మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మెదక్ జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు సోములు, ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్లు విష్ణువర్ధన్ రెడ్డి, బాలగౌడ్ పాపన్నపేట్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, నాయకులు దుర్గయ్య, రఘు, మనోహర్, మాధవ రెడ్డి, రవి కుమార్, మల్లేషం రైతులు తదితరులు పాల్గొన్నారు.





# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం!

- పట్టించుకోని రైల్వేఅధికారులు

**మసాయిపెట్ /చేగుంట, మే 23 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా మాసాయిపేట పట్టణ కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జ్ మాసాయిపేట నుండి అచ్చంపేట అకింపేట్ ధర్పల్లి వెళ్లే అండర్ బ్రిడ్జిలో చినుకు పడితే చాలు బ్రిడ్జి కుంటను తలపిస్తోంది.. దీంతో అటుగా వెళ్లే వారికి ఇబ్బందులు తప్పడంలేదు.. సమస్య పరిష్కరించాలని ఎన్నిమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.. మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాసాయిపేట సంబంధించిన బ్రిడ్జి కోసం పార్లమెంట్లో మాట్లాడిన విషయం తెలిసిందే.. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి బ్రిడ్జి మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించాలని మాసాయిపేట, గోపాలకృష్ణ పురం, హకీంపేట, అచ్చంపేట, ధర్పల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

# నాణ్యమైన విద్యను అందించాలి

## విద్యా విధానంలో కొత్త ఒరవడిని తీసుకొచ్చేందుకే శిక్షణ తరగతులు



- సెలవుల్లో ఉపాధ్యాయులు పాఠ్యాంశ ప్రణాళికలు సిద్ధంచేసుకోవాలి
- జిల్లా విద్యాధికారి రాధా కిషన్

**కౌడిపల్లి, మే 24 (సిరి న్యూస్) :** మండలంలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి మెదక్ జిల్లా డీఈవో రాధా కిషన్ పరిశీలించారు ఈసందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీఈవో మాట్లాడుతూ.. టీచర్లందరూ తప్పకుండా ఈ విద్యా సంవత్సరం నుండి నాణ్యమైన విద్యను బోధించాలని చెబుతూ అందుకు అనుగుణంగా ప్రతి టీచర్ కూడా పీరియడ్ ప్లాన్లు తయారు చేసుకోవాలని కచ్చితంగా ప్రతిరోజు క్లాస్ రూమ్ లోకి పీరియడ్ ప్లాన్ తో వెళ్లాలని సూచించారు. ఒకరు, లేక ఇద్దరు, ముగ్గురు, నలుగురు టీచర్లు ఉన్న దగ్గర ఏ విధంగా ప్లాన్ చేసుకోవాలో చెప్పడం జరిగింది. అందరూ లెసన్ ప్లాన్లను వేసవి కాలం సెలవులలో తయారు చేసుకోవాలని అదేవిధంగా ఆదివారాలు రెండవ శనివారాలలో ఇతర సెలవు రోజులు వచ్చినప్పుడు తప్పకుండా లెసన్ ప్లాన్ లు తయారు చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజ్, కోఆర్డినేటర్ ఆంజనేయులు, సీఆర్పీలు, సెంటర్ బోధన ఆర్పీలు ఎసెందర్ రెడ్డి, రమేష్, మహిపాల్, మహేష్, గోవింద్ నవాజొద్దిన్, స్రవంతి, మల్లేశం , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

- పోలీస్, వ్యవసాయ శాఖలు
- సమన్వయంగా పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ కలెక్టరేట్, మే 23 (సిరి న్యూస్):** నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపేందుకు టాస్క్ ఫోర్స్ బృందాల షురూ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ హాల్ నందు పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఖరీఫ్ సీజన్ నకిలీ విత్తనాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై టాస్క్ ఫోర్స్ జాయింట్ సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ ప్రారంభానికి ముందు క్షేత్రస్థాయిలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి విత్తన షాపులపై నిరంతర తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలను అడ్డుకట్ట వేసి నాణ్యమైన విత్తనాలతో రైతులకు అందించి సమృద్ధిగా పంటలు పండించుకునేలా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పోలీస్ వ్యవసా య శాఖ సమన్వయంగా విత్తన షాపులను తనిఖీ చేసినప్పుడు సర్టిఫికెట్, కంపెనీ లైసెన్స్, విత్తనాల నాణ్యత వీటన్నిటిని నియమ నిబంధనలను పరిశీలించాలన్నారు. ఏ ఒక్కటి సరిగా లేకపోయినా సంబంధిత పోలీస్ యంత్రాంగం వివిధ సెక్షన్ల ద్వారా కేసులు నమోదు చేయాలన్నారు. రైతులు సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి వరి విత్తనాలు కొనుగోలుకై ఎక్కువ మొగ్గుచూపుతారని ప్రభుత్వం ద్వారా మంజూరైన సబ్సిడీ విత్తనాలను అందుబాటులో ఉంచుకోవాలని రైతులు దళాలను నమ్మి నకిలీ విత్తనాలను కొని మోసపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్ వ్యవసాయ శాఖల దేనిని వివరించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు నకిలీలు వస్తాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ.. పోలీస్ యంత్రాంగం నకిలీ విత్తనాలను అడ్డుకట్ట వేసేందుకు వ్యవసాయ శాఖ ద్వారా సమన్వయంతో పని చేస్తామన్నారు. గతంలో నమోదైన కేసుల వివరాలను కలెక్టర్ వివరించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్. నగేష్ జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, పోలీస్ యంత్రాంగం తరపున సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు..

# ఏసీబీకి చిక్కిన పెద్ద శంకరంపేట ఇన్‌చార్జి ఎంపీడీవో

- రూ. 15 వేల నగదు లంచం
- తీసుకుంటూ ఉండగా పట్టుబడిన విఠల్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, మే 23 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలానికి చెందిన ఇన్‌చార్జి ఎంపీడీవో విఠల్ రెడ్డి డ్రైనేజీ పనుల విషయంలో రూ. 15 వేలు లంచం తీసుకుంటూ ఉండగా శుక్రవారం సాయంత్రం మెదక్ జిల్లా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మెదక్ జిల్లా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2023.24 సంవత్సరంలో మేజర్ గ్రామ పంచాయతీ పెద్దశంకరంపేటలో చేపట్టిన డ్రైనేజీ పనులకు సంబంధించి మొత్తం రూ. 2 లక్షల 92వేలకు సంబంధించిన పనులు ఉండగా ఒక లక్ష 95 వేల రూపాయల పనులు పూర్తికావడంతో వాటికి సంబంధించిన చెక్ అప్పుడు ఎంపీడీగా విధులు నిర్వహిస్తున్న విఠల్ రెడ్డి ఎంబీ చెక్ ఇవ్వడానికి సంబంధిత కాంట్రాక్టర్ కు దాదాపు 20 వేల రూపాయలు డిమాండ్ చేసినట్లు వివరించారు. చివరకు 15 వేల కు ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రస్తుతం అతను పెద్దశంకరంపేట మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్నారు. దీంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకు ఈనెల 20వ తేదీన ఫిర్యాదు బాధితుడు చేశారన్నారు. దీంతో శుక్రవారం పెద్ద శంకరంపేట ఎంపీడీవో కార్యాలయంలో 15 వేల రూపాయల నగదు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి అవినీతికి పాల్పడ్డ విఠల్ రెడ్డిని అదుపులోకి తీసుకుని నగదును ఏసీబీ అధికారులు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. అవినీతికి పాల్పడిన ఇన్‌చార్జి ఎంపీడీవో విఠల్ రెడ్డిని నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో మెదక్ జిల్లా ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్, పాల్గొన్నారు.



# ఆరోగ్యం పట్ల జాగ్రతలు వహించాలి

- అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన డీడబ్ల్యూవో హైమావతి



**కౌడిపల్లి, మే 24 (సిరి న్యూస్):** కౌడిపల్లి మండల పరిధిలోని దేవులపల్లి, వెంకటాపూర్ బి గ్రామాల్లో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఆయా సెంటర్లలో వయసుకు తగ్గ ఎత్తు వయసుకు తగ్గ బరువు లేని పిల్లల ఎత్తులు బరువులు చూసి తల్లులకు పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాలని సూచించారు.. ఏడు నెలలు పూర్తయిన తర్వాత అనుబంధ ఆహారం తప్పకుండా పెట్టాలని దాంతోపాటు బాలమృతం రోజుకి 100 గ్రాములు పిల్లలకి పెట్టాలని గర్భిణీ బాలింతలు సమయానికి భోజనం చేయాలని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.. అంగన్‌వాడీ కేంద్రంలో రోజు భోజనం చేయాలని, గుడ్డుపాలు ప్రతిరోజు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ సుల్తాన, అంగన్‌వాడీ టీచర్లు అనురాధ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్యల బలోపేతానికి చర్యలు

- సెర్ఫ్ డీపీఎం మోహన్



**పెద్దశంకరంపేట, మే 23 (సిరి న్యూస్) :** మహిళా సమాఖ్యల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సెర్ఫ్ డీపీఎం మోహన్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలోని స్త్రీశక్తి భవన్లో నూతనంగా మండల సమాఖ్య కార్యవర్గ ఎన్నికలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజిక రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. మహిళా సమాఖ్య మండల నూతన కార్యవర్గంమండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా జోడు మాధవి. కార్యదర్శిగా బాలమణి, కోశాధికారిగా పద్మలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏపియం గోపాల్, సీసీలు, మహిళా సమాఖ్య సభ్యులు హాజరయ్యారు.

# ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి



- చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్

**చేగుంట, మే 23 (సిరి న్యూస్) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. చేగుంట మండలంలో మొత్తం 27ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయగా, 23 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలును పూర్తిగా ముగించినట్లు తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం చేగుంట మండల కేంద్రంలో ఉన్న చందాయిపెట్, మక్కారాజ్ పెట్, వడియారం, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసి ముందుగా వరిధాన్యం సెంటర్లలో కొనుగోలు ప్రక్రియను స్వయంగా పరిశీలించి, తేమశాతం వచ్చిన ధాన్యన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని పీపీసీలను ఆదేశించారు. ట్యాగ్ చేసిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తున్న తీరును వరి కొనుగోలు సెంటర్ల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో వరిధాన్యం కొనుగోలులో గణనీయమైన వృద్ధి దిశగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఈరోజు వరకు మండలంలో 1.60 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, జిల్లాలో చేగుంట మండలమే అత్యధికంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి లారీలను అదనంగా సమకూర్చుకొని ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని పీపీసీ ఇన్‌చార్జ్ిలకు ఆదేశించారు మండలంలో మొత్తం 27 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉండగా 23 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలను పూర్తిగా ముగించినట్టు తెలిపారు, కేవలం బి. కొండాపూర్ గ్రామంలో వరికోత కొంచెం ఆలస్యమైనందున అక్కడ కూడా రేపటి వరకు పూర్తి చేయాలని పీపీసీలకు ఆదేశించారు.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ మండలంలో కొనుగోలు ప్రక్రియ పూర్తిచేస్తామని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.. ఈకార్యక్రమంలో ఆర్ఐ సంతోష్, పీపీసీ ఇన్‌చార్జి స్వామి యాదవ్, రైతులు యాదగిరి, చాకలి లాలు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# మళ్లీ సీటు మాజీకేనా!

- కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆరుగురు పోటీ
- స్థానికంగా ఉండే నాయకులకు అవకాశం కల్పించాలి






**కొల్చారం, మే 26 (సిరి న్యూస్) :** కొల్చారం మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆరుగురు సీనియర్ నాయకులు పోటీ పడుతున్నారు.. ఇప్పటివరకు పదవిలో కొనసాగిన ఆ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్‌కు ఈసారి అవకాశం ఇవ్వకుండా కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు.. కిష్టాపూర్ సహకార సంఘం చైర్మన్ మల్లేశం గౌడ్ స్థానికంగా ఉండకపోవడం హైదరాబాద్ నుండి రాకపోకలు కొనసాగిస్తూ ఉన్నారు. అధ్యక్ష పోటీకి నామినేషన్ కూడా దాఖలు చేశారు అధ్యక్ష పోటీలో మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండలంపై మంచి పట్టు ఉన్న దేవన్న గారి శేఖర్ మహేశ్వర్ రెడ్డి పైతర గ్రామానికి చెందిన మారెల్లి అనిల్ కుమార్ అప్పాజీపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గజిని వెంకట్ గౌడ్ మరో మాజీ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తన భార్య కూడా నామినేషన్ వేయడంతో అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందోనని తహతహలాడుతున్నారు.... గత కొన్నిరోజుల నుండి మాజీ మండల అధ్యక్షులు స్థానికంగా ఉండకుండా హైదరాబాద్‌లో ఉండి రాకపోకలను కొనసాగిస్తున్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండకుండా సమస్యలు వచ్చినప్పుడు వచ్చిపోతున్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో పార్టీపై దీనిప్రభావం చాలా ఉంటుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు.. ఎన్నో సంవత్సరాల నుండి ఒకరే మండల అధ్యక్షులుగా ఉండటం వల్ల ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మార్పు మంచిదే కదా అని అభిప్రాయపడుతున్నారు.. మిగతా ఐదుగురు కూడా సీనియర్ నాయకులు మండల పరిధిలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా.. సీనియర్ నాయకులను స్థానిక ప్రజలను ప్రతిఒక్కరిని పేరుపెట్టి పిలిచే సత్తా ఉన్నవారు ఉన్నారు.. ఈసారైనా కొత్తవారికి కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని బలంగా కోరుకుంటున్నారు. భారతీయ రాష్ట్ర సమితిలో కూడా గత ఆరు సంవత్సరాల నుండి ఒకరి అధ్యక్షునిగా కొనసాగుతూ ఉండడం కాంగ్రెస్‌లో మార్పు జరిగితే మంచి ఫలితాలు లభిస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.. ఎన్నికల పరిశీలకులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు వేచి చూడాలి.



# డయల్ యువర్ డీఎం

- ప్రోగ్రాంకు విశేష స్పందన
- డిపో మేనేజర్ సురేఖ

**మెదక్ టౌన్, మే 23 (సిరి న్యూస్) :** మెదక్ పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ సురేఖ మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాల నుంచి పలు వినతులపై ఫోన్ కాల్స్ వచ్చినట్లు తెలిపారు. తమ పరిధిలోని అంశాలను తప్పకుండా వెంటనే పరిష్కరిస్తామన్నారు. తమ పరిధికి మించిన అంశాలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషిచేస్తామన్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రయాణికులు బస్సుల్లో ఫుట్ బోర్డు ప్రయాణం చేయరాదన్నారు. ప్రయాణికులు తమ సిబ్బందికి సహకరించాలన్నారు. ప్రజలు ఆర్టీసీని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మృతుడి కుంటుంబానికి నష్టపరిహారం



- బిల్డర్ నుంచి నష్టపరిహారం ఇప్పించిన ఆనంద్ కృష్ణారెడ్డి

**పటాన్ చెరు. మే 23 (సిరి న్యూస్) :** బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మినగర్ కాలనీలో నివాసం ఉంటున్న నక్క శ్రీను బాబు (40) విద్యుత్ షాక్ తో మరణించాడు. చందానగర్ లో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటిలో కరెంట్ పని చేస్తుండగా షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో విషయం గురించి మృతుని బంధువులు బొల్లారం మున్సిపల్ బీజేపీ ప్రెసిడెంట్ కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి సమాచారం అందించారు. చందానగర్‌లో ఉండే ఇంటి యజమానిని పిలిపించి మృతుడు శ్రీనుబాబు భార్య కుమారికి రూ 13లక్షలు ఇప్పించడం జరిగింది. మృతునికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబం తరపున మాట్లాడి నష్టపరిహారం ఇప్పించిన ఆనంద్ కృష్ణారెడ్డికి అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సైనికుల సహాయనిధికి విరాళం

- జన్మదినం సందర్భంగా అందించిన రఘువీరారెడ్డి

**నర్సాపూర్ మే, 23 (సిరి న్యూస్) :** దేశంలో ఎంతో మంది తమ హోదా తగ్గట్టు జన్మదిన వేడుకలు జరుపుకుంటారు దీని వలన డబ్బు ఎంతో ఖర్చు చేస్తారు.మరి కొంతమంది పేద ప్రజలకు ఏదో విధంగా సహాయం చేస్తారు కానీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి తన జన్మదిన వేడుకలు జరుపుకోకుండా ఉగ్రవాదుల చేతిలో మరణించిన ప్రజలను దేశ సరిహద్దులలో ప్రజలను కాపాడడం కోసం యుద్ధం చేసి ప్రాణాలు కోల్పోయిన వీర సైనికులను గుర్తు చేసుకుంటూ సైనికుల సహాయ నిధికి(1,11,116) ఒక లక్ష పదకొండు వేల నూట పదహారు రూపాయల చెక్కును హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి రఘువీరారెడ్డి అందించడం జరిగింది. ఇలా ప్రతి ఒక్కరు దేశం కోసం మన సైనికుల కోసం వారికి సహాయం అందించాలనే ఆలోచన అందరికీ రావాలని ఇలా ఎంతోమంది సైనికుల సహాయనిధికి సహాయం చేయాలని కోరుకుంటున్నారు.




# సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**శివంపేట్, మే 23 (సిరి న్యూస్) :** శివ్వంపేట మండల కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం పురస్కరించుకొని సంతోషిమాత అమ్మవారికి పంచామృతాలు, పవిత్ర జలాలతో ప్రత్యేక అభిషేకం పూజలు చేశామని పూజారి శాస్త్రుల శ్రీ హర్ష తెలిపారు భక్తులు పలు విధ ద్రవ్యాలు, గాజులు, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి, రకరకాల సుగంధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం అమ్మవారికి ధూప, దీపం, పండ్లు, ఫలాలు నైవేద్యం సమర్పించి మంగళహారతి చేశారు.సంతోషి మత రూపంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మండల మహిళా సమైక్య నూతన కార్యవర్గం ఎన్నిక



**టేక్మాల్, మే 23 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలో మహిళా మండల సమైక్య భవనం లో శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా ఎన్నికల అధికారి టేక్మాల్ ఏపిఎం శకుంతల, సీసీలు పాల్గొని కొత్తగా ఎన్నుకోబడిన సభ్యులను మహిళా సమైక్య నూతన పాలకవర్గ ఎన్నిక. మహిళ సమైక్య మండల అధ్యక్షురాలుగా నవనీత, ప్రధాన కార్యదర్శి గా అపర్ణ,కోశాధికారి శ్రావణి, మహిళా సమైక్య సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందన్నారు. సందర్భంగా ఏపిఎం శకుంతల మాట్లాడుతూ. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీసీలు శ్రీనివాస్ రెడ్డి, దుర్గయ్య, రామయ్య, స్వరూప, అకౌంటెంట్ భారతి కంప్యూటర్ ఆపరేటర్ జయపాల్ రెడ్డి, వీవోఏలు ఆయా గ్రామా సంఘాల అధ్యక్షురాలకు పాల్గొనడం జరిగిందన్నారు.

# ఆడపడుచు వివాహానికి ఆర్థికసాయం అందజేత



**శివంపేట్, మే 23 (సిరీ న్యూస్) :** శివంపేట్ మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామంలో సాకలి లింగం స్వప్న కూతురు పూజ వివాహానికి ఆపద్బాంధవుడు, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి రూ. 5వేలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయించారు..ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి, కుమ్మరి శంకర్, చిక్కుడు బాలేష్, నాయిని వేమారెడ్డి, నాయిని రామ్ రెడ్డి, చరివిరాల అశోక్ గుప్త, కుమ్మరి వీరేశం, చిక్కుడు కృష్ణ, ఊట్ల శ్రీనివాస్, సాకలి ప్రసాద్, బొగ్గుల కుమార్, చిక్కుడు గోపాల్, శివంపేట్ నారాయణ, శివంపేట్ సాయిలు గౌడ్, కండేగారి కృష్ణ, బొగ్గుల శ్రీకాంత్, గంట శ్రీనివాస్, బొగ్గుల ప్రభాకర్, గ్రామస్తులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

- అందజేసిన సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్

**శివంపేట్, మే 23 ( సిరి న్యూస్) :** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన (పేర్క) సుబ్బురి మాధవి మహేష్ దంపతుల కూతురు నాగేశ్వరి వివాహానికి పుస్తెమెట్టెలు బహుకరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు కాంగ్రెస్ నాయకులు హిందూ బీసీ నాయకులు.ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ బండారి క్రాంతి చేతుల మీదుగా పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజీ ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు బిజి ఆర్ యువ కిరీటం బండారి సాయి కిరణ్ మాజీ సర్పంచ్ ఆకుల నర్సింలు మాజీ ఎంపిటిసి ఆనంద్ యాదవ్ మాజీ ఉప సర్పంచ్ కొండలు హిందూ బిసి మహాసభ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెద్ద నరసన్న శేఖర్ సుబ్బురి సందీప్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేరుకుపోయిన పారిశుద్ధ్యం

## అధికారులు, సిబ్బందిలో కొరవడిన నిర్లక్ష్యం

**చిన్నశంకరంపేట, మే 23 (సిరి న్యూస్) :** మండలంలోని జంగరాయి గ్రామంలో గత కొన్నిరోజులుగా చెత్త ట్రాక్టర్ నడవకపోవడంతో దాదాపుగా ఎక్కడి చెత్త అక్కడే రోడ్ల పైన మురికి కాలువల దగ్గర చెత్త పేరుకపోవడం వల్ల ప్రజలు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు గత నాలుగు, ఐదు రోజుల నుండి వర్షం పడుతుండడంతో చెత్తలో నీరు చేరి, మురికి కాలువలలో చెత్త వల్ల దుర్వాసన రావడం జరుగుతుందని.. ఈ పెరుకపోయిన చెత్త నీటితో కలిసి మురిగిపోవడం వల్ల కాలుష్యం ఏర్పడి అనారోగ్య సమస్యలు వస్తాయని, మలేరియా, వంటి, టైఫయిడ్ వంటి వ్యాధులు సోకుతాయని గ్రామస్థులు భయపడుతున్నారు. వెంటనే చర్యలు తీసుకొని రోడ్ల పక్కన ఉన్న చెత్తను తొలగించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# ప్రమాదంలో గాయపడి అనంతలోకాలకు

- తండ్రి కొడుకులకు ప్రమాదం
- వికలాంగులుగా మారిన కుమారుడు
- ప్రమాదంలో గాయపడిన తండ్రి మృతి
- విషాదంలో కుటుంబం



**రామయంపేట, మే 23 (సిరి న్యూస్) :** బంధువుల పెళ్ళికి మెదక్ జిల్లా గుమ్మడిదలకు వెళ్లి వస్తున్న తండ్రి కొడుకులు 18తేదీన బైక్ పై వస్తున్నవీరికి రామంతపూర్ వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. నగేష్ తో వస్తున్న తండ్రి దేశాయ్ పేట నర్సింలు తలకు బలమైన గాయాలు తలగడంతో ఇద్దరిని హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో నరసింహులు 23న శుక్రవారం మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అల్లుకున్నాయి. కొడుకు తీవ్ర గాయాల పాలై తండ్రి మృతి చెందడం పట్ల పట్టణంలోని పలువురు సానుభూతి వ్యక్తం చేశారు. నర్సింలు శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. తండ్రి కొడుకులు తాపీ మేస్త్రీలు కావడంతో రామయంపేట పట్టణంలో తాపీ మేస్త్రీలు పనులు నిర్వహించడం నిలిపివేశారు. నగరులతోపాటు పట్టణం ప్రజలు కన్నీరు మున్నీరు అయ్యారు. విధి ఆడిన నాటకంలో వారి కుటుంబానికి జరిగిన ప్రమాదం పట్ల పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# చికిత్స పొందుతూ యువకుని మృతి

**కౌడిపల్లి, మే 24 (సిరి న్యూస్) :** ఈనెల 13వ తేదీన మండల పరిధిలోని వెంకట్రావుపేట్ వెంచర్ వద్ద కారు బైక్ ను ఢీకొనడంతో రాజిపేటకు చెందిన తోళ్ళ రమేష్, ఊరట్ల లక్ష్మణ్ లకు తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తోళ్ల రమేష్ (17) గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. రమేష్ వృత్తితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# బంగారం కోసం దివ్యాంగురాలి దారుణ హత్య

**రామాయంపేట, మే 23 (సిరి న్యూస్) :** వికలాంగురాలిని అతి దారుణంగా హత్య చేసిన నిందితుడిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. రామాయంపేట సీఐ వెంకట రాజాగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం...ఈనెల 12న రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామ శివారులో మహిళా దివ్యాంగురాలి శవం లభ్యం కావడంతో గ్రామానికి చెందిన భూమలింగం ఇచ్చిన సమాచారం మేరకు రామాయంపేట పోలీసులు హతురాలిని బండతో మోడీ చంపినట్లు గుర్తించారు. ఈ విషయమై రామాయంపేట పోలీసులు దర్యాప్తు చేపట్టి కామారెడ్డి శివారులో నిందితుడు కొండని రవీందర్ ను అదుపులోకి తీసుకున్నారు. హతురాలిని బ్యాగరి మైసవ్వ(35)గా గుర్తించారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గుర్జాలకు చెందిన మైసవ్వతో కొండని రవీందర్ గత ఆరు నెలలుగా స్నేహంగా ఉంటూ ఆమె వికలాంగురాలు కావడంతో సహకారం అందించేవాడు. దీంతో ఇద్దరు మధ్య అక్రమ సంబంధం కొనసాగింది. నిందితుడు రవీందర్ ఆమె వద్ద ఉన్న బంగారాన్ని కాజేయాలని




కుట్రపన్ని ఈనెల 12న యాదగిరిగుట్టకు వెళ్లాలని తన సొంత కారులో తీసుకువెళ్తూ రామయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలోని శివారి అడవిలో ఆమెకు మద్యం తాగించి బంగారం తీసుకొని బండరాయితో ఆమె తలను పగలగొట్టి హత్య చేశాడు. కాగా నిందితుడు కామారెడ్డి ప్రాంతంలో నగలు అమ్మడానికి ప్రయత్నిస్తున్న సమయంలో రామాయంపేట పోలీసులు గుర్తించి అదుపులోనికి తీసుకురావడం జరిగిందని సీఐ వెంకటరాజా గౌడ్ తెలిపారు ఈ దర్యాప్తులో కానిస్టేబుళ్లు ఎండి సాజిద్ అలీ, భాస్కర్, నాగభూషణంరావు, సూర్య ప్రకాష్, మహేష్‌లను సీఐ అభినందించారు.

# డ్రైనేజీ పనులు వేగవంతం చేయాలి

- వర్ష ప్రభావంతో జలమయమైన షాపులను పరిశీలించిన పొన్నం
- పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కాంట్రాక్టర్ పై చర్యలు

**హుస్నాబాద్, మే 23(సిరి న్యూస్)** జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా పెండింగ్ డ్రైనేజీ పనులు ఆలస్యం వల్లనే రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లలోకి, షాపుల లోకి నీటి ప్రవాహం చేరిందని డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. శుక్రవారం రోజునహుస్నాబాద్ పట్టణ నాయకులు, అధికారులతో కలిసి మల్లెచెట్టు చౌరస్తా , అనభేరీ చౌరస్తా,అంబేద్కర్ చౌరస్తా, సిద్దిపేట రోడ్డు, పోతారం రోడ్డు వద్ద నాళాలను & కల్వర్టు లను సాధారణ పౌరుడిలా ద్విచక్ర వాహనం పై తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడు తూపాత డ్రైనేజీ నాళాలు మూసుకుపోవడం జాతీయ రహదారి పనుల్లో డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు అవుతున్నాయని,డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జాతీయ రహదారి అధికారులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు..పట్టణంలో వర్షం కురిసినప్పుడు ఇబ్బందులు రాకుండా ఉండడానికి తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.వర్షాకాలం సమీపిస్తుండటంతో పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.సాయంత్రం లోపు అన్ని కాలువలు నుండి నీళ్ళు పోయేలా క్లియర్ చేయాలని,ఇబ్బందులు ఉన్న భూముల యజమానులతో మాట్లాడారు.



పట్టణంలో ఇళ్లలోకి దుకాణాల్లోకి నీళ్ళు పోకుండా చర్యలు తీసుకోవాలని,స్థానికులు సహకరించాలనీ అన్నారు.మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ప్రతి కల్వర్టు దగ్గర మున్సిపల్ సిబ్బందిని పెట్టి వర్షం పడినప్పుడు నీళ్ళు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి..బస్వాపూర్ లో పనులు వేగవంతం చేయాలి పందిళ్ళ బ్రిడ్జి ,హుస్నాబాద్ నుండి పోతారం పనులు వేగవంతం చేయాలి..ప్రతి రోజు నేను స్వయంగా పర్యవేక్షిస్తున్న పనులు కోఆర్డినేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ ఆర్డీవో అధికారులను కోరాం పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కంటాక్టర్ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లోతట్టు లో ఉన్న ప్లాట్ ఓనర్ లు మొరం పోసుకోవాలనీ నీళ్ళు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో స్ట్రీట్ లైట్ లు వెలిగించుకోవాలి.. తీర్మానం చేసి కనెక్షన్ అప్లై చేసుకొని సెంట్రల్ లైటింగ్ వెలిగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ,భూఖ్య సరోజన, ఎండి హసన్, వల్లపు రాజు, గాజుల భగవాన్, మాజీ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుతో లాభాలు

## అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట, సిరి న్యూస్ :** ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చునని సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సమీక్షా నిర్వహించారు. ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జిల్లాలో ఇప్పటి వరకు 12339 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2025-26సంవత్సరానికి గాను 6500ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఇప్పటివరకు 1612 ఎకరాలు 456 మంది రైతులను గుర్తించడం 209 రైతుల నుండి 661.5 ఎకరాల డిడి కలెక్షన్ జరిగిందని జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట 674 టన్నుల గెలలు కటింగ్ చేసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట లో ఉన్న ఫ్యాక్టరీ పంపినట్లు తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500ఎకరాల లక్షాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. అలాగే 300 కోట్ల తో నిర్మాణం చేపడుతున్న ఆయిల్ పాం కర్మాగారం సైతం అతి త్వరలో పూర్తి అవుతుందని అన్నారు. ఇది వరకు నిర్వహించిన సమావేశానికి ఈ రోజు కి పనుల్లో చాలా ప్రోగ్రెస్ వచ్చిందని అధికారులను అభినందించారు. క్షేత్ర స్థాయులో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయులో విక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు. ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. మీ మండలాలోని పనిలో వెనకబడిన క్లస్టర్ల ను రోజువారీ పర్యవేక్షణ చేసి ఆయా క్లస్టర్ లలో రైతులతో వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు మీటింగ్ లు పెట్టాలి. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రేస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలి. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రేడ్ కార్పొరేషన్ అధికారులు అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చెయ్యాలని అదికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో టీజీ ఆయిల్ ఫెడ్ ఓఎస్ డి(ప్లాంటేషన్) కిరణ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.